

2 లో..

**ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య**

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి




శనివారం 2 మే 2026 పేజీలు : 14

# శ్రమైకజీవుల హక్కులు, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**అంబేద్కర్ కృషి ఫలితమే ఇండియాలో కార్మిక చట్టాలు అమలయ్యాయి**

**ఉప ముఖ్యమంత్రి భట్టి**

**మిర్యాలగూడ లో ఘనంగా మేడే ఉత్సవాలు**

**కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు**






మిర్యాలగూడ, మే 01,( ప్రజాజ్యోతి ):

కార్మికుల హక్కులు,సంక్షేమాని కై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం(మే డే)ను పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణం లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్ )క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మే డే ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా...మిగతా 2లో




**మధు మరణ వార్తతో షాక్‌కు గురయ్యాను**

## ఘనంగా మే డే వేడుకల నిర్వహణ




## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరణ



హాలియా,మే1(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా కే.రవీందర్ రెడ్డిశుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి గురువారం బదిలీపై ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ రెడ్డి హాలియా మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ మున్సిపల్ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యం అభివృద్ధి వేసవికాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరా కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## నేడే చండూరులో నియోజకవర్గ స్థాయి సమావేశం

నాంపల్లి,మే, 01 (ప్రజా జ్యోతి):ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేడే శనివారం ఉదయం 10గంటలకు చండూర్ లోని శీల అనసూయ ఫంక్షన్ హాల్ నందు జరగనున్న మునుగోడు నియోజకవర్గ స్థాయి సమావేశం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడునని నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విచ్చేయనున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

## మర్రిగూడ మండల విద్యాధికారి శారద

మర్రిగూడ,మే 01(ప్రజాజ్యోతి):ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మర్రిగూడ ఎంఈఓ శారద అన్నారు. శుక్రవారం రోజు మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పుస్తకాలు,రెండు జతల దుస్తులు,భోజన సౌకర్యం కల్పిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.పదో తరగతిలో పాస్ అయిన విద్యార్థులకు శివన్నగూడ సర్పంచ్ రాపోలు యాదగిరి చేతుల మీదుగా మెమోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మధు మరణ వార్తతో షాక్ కు గురయ్యాను,

## ఆయన మృతి తీరనిలోటు

## కుటుంబానికి అండగా ఉంటాం

## - ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మిర్యాలగూడ, మే 01,( ప్రజాజ్యోతి ):**

ఇటీవల గుండెపోటుతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సి పి ఆర్ ఓ మారబోయిన మధు సూదన్ కుటుంబాన్ని శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి పరామర్శించారు. మధు సొంత ఊరు మిర్యాలగూడ కావడం తో ఆయన గృహానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి మధు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మధుసూదన్ భార్య జ్యోతి, కుమారుడు వెంకట్ సూరజ్,ఇతర కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ప్రగాఢ సానుభూతిని



తెలిపారు. చిన్న వయసులోనే మధుసూదన్ చనిపోవడం బాధాకరమన్నారు. మధు తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని విచారం వ్యక్తం చేశారు. మధు మరణ వార్త విని తాను తీవ్ర దిగ్భ్రాంతి చెందినట్లు తెలిపారు. మధు కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# శ్రమైకజీవుల హక్కులు, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## అంబేద్కర్ కృషి ఫలితమే ఇండియాలో కార్మిక చట్టాలు అమలయ్యాయి

## ఉప ముఖ్యమంత్రి భట్టి

## మిర్యాలగూడ లో ఘనంగా మేడే ఉత్సవాలు

## కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ మే డే వేడుకలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటారని, 145 సంవత్సరాలకు పూర్వం చికాగో నగరంలో కార్మికులు 8 గంటలు పని చేయాలని కోరుతూ ఉద్యమించారని, ఆ సందర్భంలో కార్మికులపై జరిగిన దాడి లో ఎందరో తమ ప్రాణాలను కోల్పోయారని, కార్మికుల రక్తం చిందిన సందర్భాలకు గుర్తుగా మే ఒకటో తేదీన కార్మిక దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారని తెలిపారు. భారత దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో కార్మికులు అణగారిన వర్గాల వారి హక్కుల రక్షణ, అభివృద్ధికి కృషి చేశారని, కార్మికుల సంక్షేమంపై వారి హక్కుల గురించి బ్రిటిష్ పరిపాలనలోని వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ దృష్టికితీసుకువెళ్లారని ,భారత దేశంలో సైతం కార్మికులు 8 గంటల పని చేసేలా కౌన్సిల్ వద్ద పోరాటం చేశారని తెలిపారు. అనంతరం స్వాతంత్రం సాధించుకున్న భారత దేశంలో రాజ్యాంగంలో కార్మికుల హక్కులు, చట్టాల రూపంలో కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దే అని అన్నారు. పురుష కార్మికులతో పాటు , మహిళలకు కూడా మొట్టమొదటిసారిగా మెటర్నటీ లీవ్ ఏర్పాటు రాజ్యాంగం ద్వారా పొందుపరిచారని, అలాగే ఇంట్లో పని చేసే వారికి కూడా మెటర్నరీ లీవ్ ఇచ్చే విధంగా హక్కులు కల్పించారని తెలిపారు. స్వాతంత్రం రాకముందు వైస్రాయ్ కౌన్సిల్ లో హిందూ కోడ్ బిల్ పొందుపరిచేందుకు పోరాటం చేశారని ,1955 హిందూ వివాహ చట్టం, 1956 హిందూ వారసత్వ చట్టం ద్వారానే మహిళలకు హక్కులతో పాటు, వివాహ హక్కు, ఆస్తి హక్కు వంటివి కల్పించబడ్డాయని తెలిపారు. కార్మిక దినోత్సవం సందర్భంగా



కార్మికులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్టీసీ, మున్సిపల్ కార్మికులు ఆయనకు పుష్పగుచ్చా లు ఇచ్చి మేడే శు భాకాంక్షలు తెలిపారు. కార్మికుల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ,డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత,కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్చంద్ర పవార్, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్,స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా మే డే వేడుకల నిర్వహణ

## కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 01(ప్రజాజ్యోతి):అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్ లో శుక్రవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్.మానస తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు.కార్మికుల కృషిని కొనియాడుతూ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఇండస్ట్రియల్ యజమానులకు, విద్యార్థులకు కలెక్టర్ షీల్డ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి జానీ పాషా, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీరాములు, వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల త్యాగం వెలకట్టలేనిది..మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



**నిడమనూరు, మే01(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండల కేంద్రంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే –డే)సందర్భంగా బిఆర్ఎస్ కార్మిక జెండాను పార్టీ నాయకులతో కలిసి నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కార్మిక,కర్షకలోకానికి మే డే శుభాకాంక్షలు తెలిపారు.కార్మికుల కోసం కేసీఆర్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాం.ఆర్టీసీ కార్మికులకు జీతభత్యాలు పెంచాం.ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతోపాటు వారికి భరోసా కల్పించాం.ఆటో డ్రైవర్లకు, అసంఘటిత కార్మికులకు ఆర్థికసాయంతోపాటు సంక్షేమ బోర్డులతో అండగా నిలచాం. లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాం' అని గుర్తుచేశారు. కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ తరపున నిరంతరం పోరాడుతామని,మేడే స్ఫూర్తితో కార్మికుల ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దామని సూచించారు. అదేవిధంగా శ్రమ జీవులతోనే అభివృద్ధి,మానవజాతి పురోగతి సాధ్యమైందన్నారు.దేశ, రాష్ట్రాభివృద్ధిలో కార్మికులది కీలక భాగస్వామ్యమన్నారు.రాష్ట్రంలోని కార్మికులందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మిక నాయకులు,తదితరులు ,పాల్గొన్నారు.

# బీసీ గురుకులంలో ఇంటర్ ప్రవేశాలు

**నాగార్జునసాగర్ గురుకుల ప్రిన్సిపాల్ రవికుమార్ వెల్లడి**

**నాగార్జునసాగర్,మే1 ప్రజా జ్యోతి**

పదో తరగతి పూర్తి చేసుకుని ఉన్నత విద్య వైపు అడుగులు వేస్తున్న విద్యార్థులకు బీసీ గురుకులాలు ఒక గొప్ప వేదిక.ఈ అవకా శాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు,ఆయన తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ బీసీ గురుకుల జూనియర్ కళాశాలల్లో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రవేశాల గడువు ఈ నెల 12వ తేదీ లోపు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని ఆయన కోరారు.ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం



వీుజ,దీఅూజ,జజుజ, వీజుజ,గ్రూపుల్లో అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా ఆర్‌సీఓ స్వప్న,మార్గదర్శకత్వంలో అర్హులైన పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు,పదవ తరగతి ఫలితాల్లో సాధించిన మెరిట్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయన్నారు.ప్రభుత్వం కార్పొరేట్ స్థాయికి దీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన,ఉచిత వసతి,మరియు పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు,విద్యార్థులు ష్ట్రజూం://ఎయిజ్‌ఎఎవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలి.ఒక ఫోన్ నంబర్ ద్వారా ఒకే అప్లికేషన్ పెట్టుకునే వీలుందని,ఆఖరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా వెంటనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.సాగర్ పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన వెల్లడించారు.

# దోపిడి రాజ్యం పోయి... కార్మికుల రాజ్యం రావాలి

నాంపల్లి,మే,01(ప్రజా జ్యోతి): మండల వ్యాప్తంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. అన్ని రంగాల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దోపిడి రాజ్యం పోయి, కార్మికుల రాజ్యం రావాలని పిలుపునిచ్చారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు ప్రతి కార్మికుడికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నాయని ఆరోపించారు.వెంటనే లేబర్ కోడ్ రద్దుచేసి పాత చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నాంపల్లి పట్టణ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక దేశం అభివృద్ధి చెందాలంటే, ఆదేశ కార్మికుడికి ఆర్థిక భద్రత ,ఆత్మ గౌరవం ఉండాలన్నారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు బానిస బ్రతుకులు బతుకుతూ వారి శ్రమను పెట్టుబడిదారి వ్యవస్థ దోచుకోవడం జరిగిందని మండిపడ్డారు. సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇస్తామన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం 12000 రూపాయలు పట్టణ పేదలకు వర్తింప చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాటి



అమరవీరుల స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవల్లి యాదయ్య, యూనియన్ మండల అధ్యక్షురాలు రామవత్ కవిత జిపి కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్య, బెల్లి సత్తయ్య, బాసిపాక రామన్న, సభావాత్ సర్దార్ ,సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి నేతాల రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు జనం పాట జగన్, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమా, పల్లేటి వెంకటయ్య, కర్నె యాదయ్య, పూల చక్రధర్ , గౌరు కిరణ్, నాయకులు పూల శివ, కోరే లలిత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**హాలియా,మే1(ప్రజా జ్యోతి)**

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా హాలియా పట్టణంలో ఐఎన్ టియూసి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ప్రధాన కూడలిలో కార్మికులతో కలసి ఐఎన్ టి యూ సి జెండా ఎగరవేశారు.వేడుకలకు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కులను సాధించిన చికాగో అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,మార్కెట్ దడవాయి మండల అధ్యక్షుడు వెంకటయ్య, కార్పెంటర్ సంఘ అధ్యక్షులు




కాతోజు ఎల్లయ్య చారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రమణయ్య,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ నసీరుద్దీన్, వాడాల లక్ష్మయ్య,చెన్న కృష్ణ, మైనుద్దీన్,సైదా తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా పంచామృతం అభిషేకం నిర్వహణ

**భువనగిరి,మే 1**

(ప్రజాజ్యోతి)శుక్రవారం,పౌర్ణమి సందర్భంగా శ్రీ హరి హరపుత్ర,అయ్యప్ప,స్వామి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు ఆలయ ప్రధాన అర్చకులు నరేందర్ శర్మ ఆలయ నిత్య అర్చకులు జితేందర్ తివారి ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులు ఉదయం శ్రీ రమ సహిత సత్య నారాయణ స్వామికి పంచామృతాలు తేనె నెయ్యి ఆవు పాలు చక్కెర డ్రై ఫ్రూట్స్,కాజు బాదం కిస్మిషీలచే కొబ్బరి నీళ్లతో అభిషేకాలు నిర్వహించుకొని శ్రీ రమా సహిత సత్య నారాయణ స్వామి వ్రతములు అంగరంగ వైభవముగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాతలు పసుపు నూరి నాగభూషణం దంపతులు రామాచారి దంపతులు లక్ష్మీ నారాయణ దంపతులు. చెన్న ప్రవీణ జిల్లా వెంకట రమణ, దంపతులు మరియు ప్రోగ్రాం చైర్మన్,గాదె శ్రీనివాస్ కో చైర్మన్ పోకల సోమన్న ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీకటి మల్ల రాములు ఆలయ ట్రెజరర్ శ్యాంసుందర్ ఘటాని మాజీ అధ్యక్షులు పసునూరి నాగభూషణం మరియు జిల్లా వెంకటరమణ అల్లే నరేష్ సుమారుగా 50 మంది భక్తులు కు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది



# కార్మికుల హక్కుల పరిరక్షణకు న్యాయ విజ్ఞానం అవసరం



**కోదాడ టౌన్, మే 01(ప్రజా జ్యోతి):**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో కోదాడలో న్యాయ విజ్ఞాన సదస్సును ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్, ఫస్ట్ ఏడియం జడ్జి మహమ్మద్ ఉమర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులను తెలుసుకోవాలని, చట్టపరమైన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, బార్ అసోసియేషన్ ట్రెజరర్ కోడూరు వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ జానీ పాషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పెద్దబ్బాయి, బొడ్డుపల్లి శ్రీనివాస్, నవీన్ కుమార్, రంజాన్ భాష, హుస్సేన్, చిన్నబాబు, బి. గోవర్ధన్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాపు ప్రచారంతో పెన్షనర్లను మోసం చేస్తున్న ప్రభుత్వం

### 1000 కోట్లు ఎవరికీ ఇచ్చారో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి

### 2024 బకాయిల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి కోటయ్య

**కోదాడ టౌన్, మే 01 (ప్రజా జ్యోతి):**

2024 మార్చి నుంచి రిటైరైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రూ. 1,000 కోట్లు విడుదల చేశామంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అవాస్తవమని, ఇది పెన్షనర్లను మోసం చేయడమేనని రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్, 2024 బకాయిల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి కోటయ్య ధ్వజమెత్తారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో జరిగిన సమావేశంలో ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనపై ఆయన మండిపడ్డారు. ?2025 అక్టోబర్ వరకు జీపీఎఫ్, పీఆర్సీ అరియర్స్, జీఐఎస్, టీఎస్జీఎల్ఐ చెల్లిస్తున్నట్లు తప్పుడు ప్రచారం



చేసి పెన్షనర్లను తీవ్ర నిరాశకు గురిచేసిందని ఆరోపించారు. ప్రభుత్వం రూ. 1,000 కోట్లు ఎవరికి ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరవై ఏళ్లు దాటిన ఉద్యోగులు రోడ్లెక్కి ఆందోళనలు చేస్తున్నా, నిరాహార దీక్షలు చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా మొండి వైఖరిని వీడి రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను ఏకమొత్తంలో చెల్లించాలని కోటయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బావ సింగ్, నాగేశ్వరరావు, రమేష్ బాబు, బిక్షం, మణిరాం, లక్ష్మీ నరసయ్య, హుస్సేన్ ,కోటయ్య, జాఫర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు ఏకం కావాలి

**కోదాడ టౌన్, మే 01 (ప్రజా జ్యోతి):**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా శుక్రవారం స్థానిక ఎల్ఐసీ బ్రాంచ్ ఆవరణలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు వి. విజయ్ శంకర్,కార్యదర్శి బి. కన్నయ్య జండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను ఏ ప్రభుత్వం హరించరాదన్నారు. కార్మిక చట్టాలను కాలరాస్తున్న ఎన్డీఏ



ప్రభుత్వ విధానాలపై అందరూ ఏకతాటిపైకి వచ్చి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్లాస్-1 అధికారుల సంఘం ప్రతినిధి అమర్ సింగ్, డెవలప్‌మెంట్ అధికారుల సంఘం నాయకులు మల్లం రమేష్, ఏజెంట్ల సంఘం కార్యదర్శి వి. మల్లేశ్,లత, యూనియన్ నాయకులు సువర్ణరాణి, ప్రసాద్ రావు, రవికుమార్, సిబ్బంది నరేష్, రమేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

# పదో తరగతిలో ప్రతిభ చాటిన వరుణ్‌తేజ్ కు అభినందనలు

**కోదాడ టౌన్, మే 01 (ప్రజా జ్యోతి):**

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మోతే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న తిప్పని ఆంజనేయులు, జ్యోతిల కుమారుడు తిప్పని వరుణ్ తేజ్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. వరుణ్ తేజ్ 594 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. ఈ అరుదైన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం కటకమ్మ గూడెం రోడ్డులోని లిఖిత హోమ్స్ కాలనీ వాసులు విద్యార్థిని, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ విద్యార్థి కష్టపడి చదివిన తీరును అభినందించి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కిరణ్, పోకల వీరబాబు, ఉపేంద్ర చారి, రామయ్య, శ్యామ్, ఎంఎల్ఎన్ రెడ్డి, పత్తిపాక జనార్ధన్,మాజీ గ్రంథాలయ చైర్మన్ రహీం, డి వో ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**హాలియా,మే1(ప్రజా జ్యోతి)**

ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనచోదకులపై కఠిన చర్యలు తప్పవని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ హెచ్చరించారు. శుక్రవారం హాలియా పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 12 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నంబర్ ప్లేట్ అమర్చుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ కు సన్మానం



**ఆలేరు మే 1 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన ఐఎన్టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మేడే వేడుకల్లో భాగంగా పాల్గొన్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు వారు చేస్తున్న సేవలను గుర్తించి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం



**ఆలేరు మే 1 ప్రజాజ్యోతి**

దేశ సంభాను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆని సిపిఎం జిల్లా కార్యదర్శి జాంగిర్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో 140వ కార్మిక దినోత్సవశీ సందర్భంగా దుర్గమ్మ గుడి నుండి మెయిన్ రోడ్డు నుండి కార్మికులు సిపిఎం నాయకులు కలిసి జండావిష్కరణలు చేశారు .ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ సమక్షంలో సిపిఐ పార్టీ నుండి తెల్ల మోహన్ సిపిఎం పార్టీలో చేరారు. జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ సిపిఎం కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మోహన్ రామన్నపేట ప్రాంతంలో సిపిఐ పార్టీకి నాలుగు దఫాలుగా మండల నాయకత్వం చేసిన అనుభవం ఉందని వారు ఎంపీటీసీగా పనిచేశారని ,ఈ మధ్యకాలంలో ఆలేరు పట్టణంలో వచ్చి నివాసం ఉంటున్నట్లు తెలిపారు సిపిఎం కార్యక్రమాలకు ఆకర్షితులైన మోహన్ మేడే సందర్భంగా సిపిఎం కండువా కప్పుకొని పార్టీలో చేరడం సంతోషకర విషయం అని ఆయన అన్నారు. అనంతరం ఆయన కాటమయ్యస్తిలోని సిపిఎం జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి ప్రతిక్షణం ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో పనిచేస్తూ ఆర్ఎస్ఎస్ చెప్పిన విధంగా కొంతమంది పెట్టుబడిదారుల కోసం బిజెపి పని చేస్తుందని అందులో భాగంగానే ఆర్ఎస్ఎస్ అనుకూలమైన కొంతమంది పెట్టుబడుదారులకు ఈ దేశ కార్మికులను విమర్శించారు

## కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం




హాలియా,మే1(ప్రజా జ్యోతి)

కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా హాలియా ప్రధాన కూడలిలో బీఆర్ టియు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం గత కెసిఆర్ పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,వర్ర వెంకట్ రెడ్డి,నల్లగొండ సుధాకర్, సురభి రాంబాబు,వెంకటేశ్వర్లు, పొదిల శ్రీనివాస్,రావులపాటి ఎల్లయ్య,సైదాచారి,షేక్ హుస్సేన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్బంగా మున్సిపల్ కార్మికులకు సన్మానం చేసిన 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్

భువనగిరి,మే 1

(ప్రజాజ్యోతి)అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా,28 వార్డులో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి,వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిత్యం వార్డును పరిశుభ్రంగా ఉంచదానికి,ఎంతో శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుధ్య సిబ్బందిని సన్మానించు కోవడం మన బాధ్యత అని వారి సేవలను కొనియాడారు అదే విధంగా,ప్రస్తుత వేసవి కాలంలో,ఎండలను తట్టుకొని
పని చేయడానికి వీలుగా టోపీ మరియి వాటర్ బాటిల్స్ అందచేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ యువ నాయకులు,పోత్నక్ సన్నీ, వార్డు సభ్యులు నానంచర్ల శివ,మాటూరి సుశాంత్, మణికంఠ,మాటూరి సుహాల్ తదితరులు పాల్గొన్నారు.



# 8 గంటల పని హక్కును కాపాడుకుందాం..

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ పిలుపు..

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే దినోత్సవం..

భువనగిరి,మే 1(ప్రజాజ్యోతి)



ప్రపంచ కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించిన 8 గంటల,పని హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్క కార్మికుని బాధ్యత అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు.శుక్రవారం రోజున 141వ మే డే సందర్భంగా భువనగిరి,పట్టణంలోని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్,సివిల్ సప్లై హమాలీ యూనియన్ కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలి యూనియన్ కొత్త బస్టాండ్ వద్ద ఉప్పల్ ఘట్కేసర్,యాదగిరిగుట్ట వలిగొండ, మోత్కూరు తుక్కాపూర్,స్వర్ణగిరి మరియు రేణుక ఎల్లమ్మ గుడి ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి ఎండి ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరై ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించ,అనంతరం అరటి పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కొరకు పోరాడాలని ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించు కున్న హక్కుల రోజు మే డే అన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు.వేతనాల కోడ్, పరిశ్రమ సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత–ఆరోగ్య కోడ్ పేరుతో తీసుకొచ్చిన ఈ చట్టాలు కార్మికులకు మేలు చేయకుండా,యజమానులకుఅనుకూలంగా మారుతు న్నాయని అన్నారు.12 గంటల పని విధానానికి దారితీసే నిబంధనలు,ట్రేడ్ యూనియన్ హక్కులపై పరిమితులు,కాంట్రాక్ట్ విధానాల విస్తరణ వంటి అంశాలు కార్మికులకు నష్టం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల కనీస వేతనాలు పెంచడం, ఉద్యోగ భద్రత కల్పించడం, సామాజిక భద్రత హక్కులను విస్తరించడం ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ విధానాలను అడ్డుకుని, కార్మిక హక్కులను రక్షించేందుకు ఐక్య పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, పుట్ట రమేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పస్తువుల అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు




కోదాడ రూరల్, మే 1 (ప్రజా జ్యోతి )

మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ఉపాధి హామీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కార్మికుల హక్కులు, సంక్షేమం, సమాజ అభివృద్ధిలో వారి పాత్రపై కార్మికులకు అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పాలకి సురేష్, ఉపాధి హామీ కార్మిక సంఘం నాయకురాలు వెలది పద్మావతి హాజరై మాట్లాడారు. వారు కార్మికుల కష్టానికి సమాజం ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేడే సందర్భంగా కార్మికులకు మిఠాయిలను పంపిణీ చేసి, వారి సేవలను గుర్తిస్తూ అభినందనలు తెలిపారు. కార్మికుల ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, ఎస్కె హమీద్, జరీనా, జయకృష్ణ, త్రివేణి, విజయమ్మ, సరిత, సంధ్య, సుధాకర్, శ్రీలక్ష్మి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు..

హాలియా,మే1(ప్రజా జ్యోతి)

హాలియా పట్టణంలో వేసవి నేపథ్యంలో ప్రజలు ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నిత్యం వందల మందికి చల్లని మినరల్ వాటర్ తోపాటు మజ్జిగ సైతం పంపిణీ చేస్తున్నారు.ఇతడి సేవా కార్యక్రమాలు చూసి బంధువులు స్నేహితులు పలువురు వారి పుట్టినరోజు వివాహ కార్యక్రమాల సందర్భంగా దాతలు అతడికి అండగా నిలుస్తున్నారు.శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగూరి నమిత పుట్టినరోజు సందర్భంగా తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కూతురు




మజ్జిగ పంపిణీ చేశారు.అమీర్ అలీ ఏర్పాటు చేసిన చలివేంద్రానికి రోజురోజుకి ఆదరణ పెరుగుతుండడం విశేషం. కార్యక్రమంలో ఎండి గౌస్ బాబ, షేక్ జానీ బాబ,యాసీన్,ఎండి అబ్రహార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణాలకు అనుమతులు కచ్చితంగా అవసరం

ఆలేరు మే 1 ప్రజాజ్యోతి

గ్రామంలో ఇల్లు నిర్మాణం చేయాలంటే అనుమతులు కచ్చితంగా తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ఇంటి నిర్మాణం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి నిర్మాణం అనుమతి తీసుకోకుండా ఉంటే మేస్త్రీలు వాటిని కట్టకూడదన్నారు. సూర్య ఘర్ యోజన పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలని ప్రతి ఇంటిపైన సోలార్ శక్తిని ఉత్పత్తి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాకమ్మ, ఉప సర్పంచ్ విజేందర్రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# సమన్వయంతో పనిచేసి డబల్ బెడ్రూంలు పంపిణీకి సిద్ధం చేయాలి - జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

## ప్రారంభోత్సవానికి మంత్రులు హాజరుకానున్నట్లు వెల్లడి

**మిర్యాలగూడ, మే 01,( ప్రజాజ్యోతి ):**

అధికారులు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు అందించేందుకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సిద్ధం చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశించారు.మిర్యాలగూడ మండలం తుంగపాడు సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని పనులు పూర్తి చేయాలన్నారు.శుక్రవారం అయన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ )తో కలిసి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.గతంలో తుంగపాడు వద్ద చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయిన దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మిగిలిపోయిన చిన్న చిన్న మరమ్మతులు, ఇతర పనులను పూర్తి చేసి లబ్ధిదారుల ద్వారా గృహప్రవేశాలు చేయించేందుకు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఆయా శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు .ముఖ్యంగా తాగునీరు, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ వంటివి వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. తాగునీటికై బోర్ల ద్వారా సంపులు ఏర్పాటు చేయగా, మున్సిపాలిటీ నుండి సంపులలో నీరు నింపి నిరంతరం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ,మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అంతర్గత సిసి రహదారులు, అప్రోచ్ రోడ్డు వేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో ప్రారంభం నుండి చివరి వరకు చెత్తను తొలగించి మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలన్నారు. మొత్తం 10 బ్లాకులలో ఎలక్ట్రికల్ వైరింగ్ పూర్తి చేయాలని, పనులు పూర్తయిన ఇళ్లకు తాళాలు వేసి తాళాలు కస్టడీలో ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే చివరి బ్లాగ్ లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి విషయమై పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని, అంతర్గత రోడ్లకు మట్టి వేసి పూర్తిచేయాలని పంచాయతీరాజ్ అధికారులను, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కాలనీ ప్రారంభోత్సవానికి అవసరమైన శిలాఫలకం, పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైతే 24 గంటలు పని చేసి రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేయాలన్నారు.





ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, అర్హులైన పేదలకు అందించేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసేందుకు అధికారులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తుంగపాడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని, మిగిలిపోయిన పనులన్నీ వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో

మిర్యాలగూడ ఇన్చార్జి సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తహసిల్దార్ పి. శ్రీనివాస్ పలు శాఖల అధికారులున్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థుల రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ

నిడమానూరు,మే01(ప్రజాజ్యోతి)ఃనిడమనూరు మోడల్ స్కూల్ విద్యార్థులు ఏటిఎల్ (టూయా) ప్రాజెక్టుల ద్వారా వినూత్న ఆవిష్కరణలు చేస్తున్న విద్యార్థులను అభినందించారు.మోడల్ స్కూల్ విధ్యార్థుల ప్రతిభను గుర్తించిన అధికారులు రాష్ట్ర స్థాయి సైన్స్



పోటీలలో విద్యార్థి కె. వెంకట్ బహుమతిని అందించారు.ఈ సందర్భంగాటూయా ప్రాజెక్టుల ద్వారా వినూత్న ఆవిష్కరణలు చేస్తున్న విద్యార్థులను అభినందించారు.విద్యార్థి కే. వెంకట్ ను సి,డిఎస్ఈ కార్యాలయానికి ఆహ్వానించారు. గైడ్ టీచర్ వి. సైదులు ప్రోత్సాహంలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. ఈసందర్భంగా మోడల్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ బి. శ్రీనివాస చారి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ అకాడమిక్ స్టేట్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా రెడ్డి ,ప్రిన్సిపాల్ బి. నిర్మల , గైడ్ టీచర్ వి. సైదులు ,విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలి

మర్రిగూడ, మే 01(ప్రజా జ్యోతి ):అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక,కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు భిక్షం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో మాట్లాడుతూ 8 గంటల పని దినం కోసం బానిసత్వ విముక్తి కోసం పెట్టుబడిదారి ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం రక్తం చిందించి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. నాడు బ్రిటిష్ కాలంలో ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం తుంగలో తొక్కడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోర్డులను మార్చి, శ్రామికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సంపదను దోచిపెడుతుందని ఆరోపించారు. పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ సామాన్యులపై గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల భారాన్ని మోపుతూ పేద మధ్యతరగతి వర్గాల పొట్ట కొడుతోందని విమర్శించారు.కేంద్రం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను సమాజంలో చిచ్చుపెట్టి మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రతి కార్మికుడు పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగానికి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రెండో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని సామాజిక మార్పు కోసం శ్రామికుల హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్,కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య,ఎరుకల నిరంజన్, జక్కల అంజయ్య, కొట్టాల సర్పంచ్ కలేట్ల లింగయ్య, తిరుగళ్లపల్లి ఉపసర్పంచ్ భూపతి రెడ్డి,జిల్లా బాలకిషన్, ఐతగోని వెంకటయ్య,బొల్లం యాదయ్య, ఎర్ర సత్యం,కొట్టం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్ లు రద్దుకై పోరాటం చేయాలిః సీపీఎం

**నిడమానూరు,మే01(ప్రజాజ్యోతి)**

ఃప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, ప్రజావ్యతిరేక చట్టాలకు, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులంతా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో వివిధ రంగాల సంఘటిత రంగ కార్మికులతో కలిసి సిఐటియు, సిపిఎం జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం కావాలని, శ్రమ దోపిడికి, సామ్రాజ్యవాద పెట్టుబడిదారు దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా 1886 సంవత్సరంలో పెట్టుబడిదారులకు కార్మికులకు మధ్య జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలర్పించారని వారన్నారు. ఆ పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో కార్మిక హక్కులు చట్టాలు చేయబడ్డాయని వాటిని అన్ని కార్మిక సంఘాలు ఆ ఫలాలను అనుభవిస్తున్నారని మరికొన్ని సాధించుకోవడానికి కార్మికులు ఐక్యంగా పోరాటాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మోడీ మూడోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను, నిరంకుశంగా వివరిస్తూ నాడు సాధించుకున్నాము. చట్టాలను కాలరాస్తూ కొత్తగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని దాని ద్వారా కార్మిక హక్కులన్నీ కాలరాయపడుతున్నాయని అన్నారు. సమ్మెకు కనీస వేతన హక్కు ప్రశ్నించే తత్వాన్ని పూర్తిగా చంపివేయలని మోడీ ప్రభుత్వం నియంతలాగా వ్యవహరిస్తుందని,తిరిగి మళ్లీ 12 గంటల పని విధానాన్ని ఈ దేశంలో ప్రవేశపెట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని దానికి వ్యతిరేకంగా కార్మికులంతా పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకోవడంలో కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. మేడే ఎర్రజెండా సొత్తు అని కార్మికులంతా ఎర్రజెండా పక్షాన వాడవాడల గ్రామ గ్రామాన పల్లె పల్లెన మేడే వారోత్సవాలు నిర్వహించాలని కోరారు. అనంతరం సిపిఎం మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య,సిపిఎం సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి, ఆకారపు నరేష్, కుంచెం శేఖర్, వింజమూర్ శివ, మలికంటి చంద్రశేఖర్, ముత్యాల కేశవులు, నల్లబోతు సోమయ్య, బొడ్డు లింగయ్య, కోదండ చరణ్ రాజు, గుత్త శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, మణెమ్మ, అంజమ్మ, వెంకటమ్మ, ధనమ్మ, మౌనిక, ఆది మల్ల క్రాంతి, కోటేష్, విష్ణు, వింజమూరు పుల్లయ్య, వింజమూరి రామచంద్రు ,మైసయ్య, సాంబయ్య, నర్సింహా,తదితరులు, పాల్గొన్నారు.



# శ్రమశక్తి అవార్డును పొందిన కోదాడవాసి



**కోదాడ టౌన్, మే 01 (ప్రజా జ్యోతి):**

కార్మికుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే శ్రమశక్తి అవార్డును పట్టణానికి చెందిన కందిబండ వెంకటేశ్వరరావు పొందారు. విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు గత 30 సంవత్సరాలుగా యూనియన్ లో పట్టణ స్థాయి నుండి రాష్ట్రస్థాయిలో వివిధ హోదాలలో పనిచేస్తూ కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుంటూ కార్మికుల మన్ననలను పొందాడు. 1991లో విద్యుత్ శాఖలో ఉద్యోగాన్ని పొందిన వెంకటేశ్వరరావు గత 35 సంవత్సరాలుగా తోటి కార్మికులు, క్రింది స్థాయి కార్మికుల సంక్షేమానికి కృషి చేయటం వల్ల శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో కార్మిక శాఖామాత్యులు వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డును పొందినట్లు ఆయన తెలిపారు . అవార్డు గ్రహీతను మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు, ఆవోప జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం, అవోపా, వాసవి క్లబ్స్ నాయకులు, బాధ్యులు అభినందించారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే వేడుకలు

మర్రిగూడ, మే 01(ప్రజాజ్యోతి ):ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో,వివిధ గ్రామాలలో సిఐటియు, సిపిఎం జెండాలు ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం ఎందరో కార్మికులు తమ ప్రాణాలను అర్పించరని,ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పని విధానం అమలు చేయాలని పోరాటం చేయడం జరిగిందన్నారు. నాటి కార్మికుల పోరాట ఫలితంగానే నేడు దేశవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమలవుతుందని,కానీ నేడు చిరు ఉద్యోగుల పట్ల, కార్మికుల పట్ల యాజమాన్యాలు అధిక పని భారం మోపడంతో పాటు, సరైన సమయానికి జీతాలు కూడా ఇవ్వడం లేదన్నారు.సరైన సమయానికి జీతాలు ఇచ్చి,సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం 10 సంవత్సరాలుగా ఒకే ఉద్యోగం చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరిని రెగ్యులరైజేషన్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి ఏర్పుల యాదయ్య,నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య,సిఐటియు మండల కన్వీనర్ ఏర్పుల పద్మ,సల్వోజ్ రామలింగాచారి,మైలారం నరసింహ, గడగోటి వెంకటేష్,పగిళ్ల రామచంద్రం, ఏరుకొండ రాఘవేంద్ర, నక్క నరసింహ, గుండెపురి నరసింహ,ఊరిపక్క వెంకటయ్య,రామావత్ జయమ్మ, అబ్బనగోని యాదయ్య, ప్రకాష, పగిళ్ల సత్యనారి, తిప్పర్తి జయమ్మ, అమరబాద్ సునీత పాల్గొన్నారు.



# దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయో వృద్ధ స్త్రీలకు బ్రెడ్ మరియు అరటి పనులు పంపిణీ

**దేవరకొండ,మే 1 (ప్రజా జ్యోతి)**

నేడు (మే 1, 2026) అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా నల్గొండ జిల్లా దేవరకొండలోని దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బండారు సుధాకర్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, సంఘం సభ్యులు ఎర్రజెండాను ఆవిష్కరించి నివాళులర్పించారు. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలియజేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం తర్వాత వయో వృద్ధ స్త్రీలకు బ్రెడ్ & అరటి పండ్లను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉపాధ్యక్షుడు గుండగాని యాకస్వామి, కోశాధికారి జేల్లా వెంకట్ ,సహాయ కోశాధికారి జెట్టి శంకర్ , సహాయ కోశాధికారి కత్తికొండ వెంకటేష్, గంజి సాయి, సోషల్



మీడియా షేక్ సయ్యద్ పాషా మరియు గౌరవ అధ్యక్షులు గులాం జాఫర్, సహాయ సలహాదారులు యాద వెంకటరామయ్య, కామ్మంపాటి వెంకటేశ్వర్లు, చాట్ల అఖిల్ మరియు సభ్యులు వెంకట్, అనిల్, శంకర్, బొడ్డు కొండల్, హరీష్, నగేష్ మరియు కొంత మంది సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

**మోత్కూరు, మే 1 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మేడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్ వాటి అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేసి కార్మికులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం జిల్లా నాయకులు యానాల దామోదర్ రెడ్డి, బొల్లు యాదగిరి, మండల కార్యదర్శులు గుండు వెంకట నర్సు, అన్నెపు వెంకట్, చాపల అంజయ్య, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేశం, మాజీ మార్కెట్



చైర్మన్ మేఘ రెడ్డి, కొండ సోశీమల్లు, చేతరాశి వెంకన్న, దాసరి తిరుమలేష్, నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, పాసికంటి లక్ష్మీ నరసయ్య, జంగ నరసయ్య, పురుగుల మారయ్య, గొలుసుల యాదగిరి, పుల్కరశీ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వేదికపై 'కీత' విజయ దుందుభి

**డబుల్ గోల్డ్ మెడల్స్‌తో సత్తా చాటిన సూర్యాపేట బిడ్డ!**

**?మలేషియా వరల్డ్ మాస్టర్స్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ**

**?శ్రీనివాస్ రావును ఘనంగా సన్మానించిన జిల్లా పెతిక సంఘం నాయకులు**

**కోదాడ టౌన్,మే 01 (ప్రజా జ్యోతి):**

పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపిస్తూ, అంతర్జాతీయ క్రీడా వేదికపై భారత జెండాను రెపరెపలాడించారు సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలానికి చెందిన క్రీడాకారుడు కీత శ్రీనివాస్ రావు. మలేషియాలో ఇటీవల నిర్వహించిన వరల్డ్ మాస్టర్స్ ఛాంపియన్‌షిప్--2026లో స్విమ్మింగ్ మరియు అథ్లెటిక్స్ విభాగాల్లో శ్రీనివాస్ రావు రెండు బంగారు పతకాలు సాధించి చరిత్ర సృష్టించారు. ఈ అద్భుత విజయం సాధించి స్వగ్రామానికి చేరుకున్న ఆయనను శుక్రవారం కోదాడలోని ఆయన స్వగృహంలో సూర్యాపేట జిల్లా పెతిక సంఘం అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు మరియు ఇతర నాయకులు ఘనంగా సన్మానించారు.

**అడ్డంకులను అధిగమించి అంతర్జాతీయ స్థాయికి..**

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గ్రామీణ వాతావరణంలో పెరిగి, సరైన వసతులు లేకపోయినా కేవలం పట్టుదలతో కీత శ్రీనివాస్ రావు ప్రపంచ స్థాయికి ఎదగడం గర్వకారణమని కొనియాడారు. ఏప్రిల్ 17 నుండి 19 వరకు మలేషియాలో జరిగిన పోటీల్లో స్విమ్మింగ్ మరియు అథ్లెటిక్స్ రెండింటిలోనూ రాణించి 'డబుల్ గోల్డ్' సాధించడం సామాన్యమైన విషయం కాదని, ఇది యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మన జిల్లాకు, మన కులానికి మరియు దేశానికి శ్రీనివాస్ రావు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువచ్చారని





హర్షం వ్యక్తం చేశారు.

**అభినందనల వెల్లువ:**

శ్రీనివాస్ రావు విజయం పట్ల రాష్ట్ర పెతిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు మద్దా లింగయ్య, పి సి సి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు (డి. వి ) ప్రత్యేకంగా తమ అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ?సన్మాన కార్యక్రమంలో కోదాడ పెతిక హాస్టల్ అధ్యక్షులు హసానబాధ రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిలి వెంకటనారాయణ, గౌరవ అధ్యక్షులు రామినేని సత్యనారాయణ, జిల్లా ముఖ్య సలహాదారు పాయిలి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బాల్తు శ్రీనివాస్, బంధు వీరయ్య, తొగరు మల్లికార్జున్, బొలిశెట్టి మధు, నిర్మాణ కమిటీ సభ్యులు తిపిరిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు. వీరంతా శ్రీనివాస్ రావును శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పేదవాడి పక్షాన నిలిచేది ఎర్రజెండానే..

**అనంతగిరి మే 1( ప్రజాజ్యోతి):**

పేదవాడి పక్షాన పోరాడేది ఎప్పటికీ ఎర్రజెండానే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. కార్మిక, కర్షకుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టు ఉద్యమమేనని ఆయన స్పష్టం చేశారు. అనంతగిరి మండల కేంద్రంతో పాటు శాంతినగర్, బొజ్జగూడెం తండా గ్రామ శాఖల ఆధ్వర్యంలో మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి ఎర్రజెండా రెపరెపల మధ్య కార్మికుల ఐక్యత, హక్కుల సాధన నినాదాలతో గ్రామాలు మార్మోగాయి. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో... బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ... కమ్యూనిజాన్ని అణిచివేయడం ఎవరి వల్లా సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాలు మారినా ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై నిలబడి పోరాడేది ఒక్క కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు. కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎర్రజెండా ఎప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు. సిపిఐ



మండల కార్యదర్శి ఎర్రసాని రవి మాట్లాడుతూ మేడే స్ఫూర్తిని ప్రతి గ్రామానికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ శాఖ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం మేడే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా నినాదాలు చేశారు.

# 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు

**ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా నిలిపివేత**

**ప్రజలు సహకరించాలని డీఈ బి. బాల్య నాయక్ విజ్ఞప్తి**

**కొండమల్లేపల్లి, మే 01 (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 132/33ఎం విద్యుత్ సబ్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ పనుల కారణంగా రేపు (శనివారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పలు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది.?ముఖ్యంగా కొండమల్లేపల్లి, దేవరకొండ, పి.ఏ పల్లి, చింతపల్లి, మరియు నేరడు గొమ్ము మండలాలకు సంబంధించి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.?ఈ మూడు గంటల పాటు వినియోగదారులకు కలిగే అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని, శాఖా పరమైన పనులకు ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ డీఈ బి. బాల్య నాయక్ ఒక ముఖ్య ప్రకటనలో కోరారు. మరమ్మత్తులు పూర్తి కాగానే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో "మే డే వేడుకలు"

**భూదాన్ పోచంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలో మండల ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే (కార్మిక దినోత్సవం) ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు కొండమడుగు సత్తయ్య జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొండమడుగు సత్తయ్య మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధనలో ఐక్యత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కార్మికుల శ్రమతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం మరింత



ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్మికులు సంఘటితంగా ఉంటేనే తమ హక్కులను రక్షించుకోగలరని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు చేరాల ప్రేమ్ కుమార్, ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు

**భువనగిరి,మే 1(ప్రజాజ్యోతి)**

మేడే సందర్భంగా యాదాద్రి భువనగిరి,జిల్లా అధికారుల సముదాయంలో నిర్వ హించిన,కార్మిక దినోత్సవ వేడుకల్లో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, అడిషనల్ కలెక్టర్ వెంక రెడ్డి ఆర్డీవో కృష్ణారెడ్డి,డిఆర్ఓ ఉపాధి కల్పన అధికారి సాహితీ,జిల్లా యువజన క్రీడల అధికారి ధనంజ నేయులు,ఇతర జిల్లా




అధికారులు,కార్మికులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో నవభారత్ యూత్ అసోసి యేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి ప్రభుత్వం జారీ చేసే లేబర్ కార్డు తప్ప నిసరిగా ఉండాలని సూచించారు. అవగాహన లోపం వల్ల చాలా మంది నిరుపేద కార్మికులు లేబర్ కార్డు, లేకపోవడంతో ఆపద సమయాల్లో ఆరోగ్యపరంగాఆర్థికపరంగా తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. జిల్లా అధికా రులు చొరవ తీసుకుని యాదాద్రి,భువనగిరి జిల్లాలో ప్రత్యేక లేబర్,కార్డు డ్రైవ్ నిర్వహించి, వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు అందేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో నవభారత్ యూత్,అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో కార్మికులకు అవగాహన కల్పించే సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# రాజపేటలో యువకుడి హత్య....

**పారతో కొట్టి చంపిన తోటి స్నేహితుడు.......**

**వెంటనే స్టేషన్ లో లొంగిపోయిన హత్య చేసిన నాని....**

**సంఘటన స్థలాన్ని సందర్శించిన డి.ఎస్.పి. బృందం.....**

రాజాపేట, మే 1( ప్రజా జ్యోతి )రాజపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న ఇంట్లో తాళ్లపల్లి మధు (20) ను



తోటి స్నేహితుడు జిడ్డు నాని శుక్రవారం మధ్యాహ్నం పారతో తలపై తీవ్రంగా గాయపరిచి హత్య చేశాడు. దీంతో మధు తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హత్య చేసిన నాని ఎలియాస్ ఉపేందర్ నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయాడు. సంఘటన స్థలంలో భోజనం చేస్తున్న ప్లేట్లు ఉన్నాయి. సరైన కారణాలు తెలియ రావడం లేదు. మృతుడు మధు హైదరాబాదులో



నివాసం ఉంటూ ఇటీవల రాజపేటకు వచ్చాడు. హత్య కాబడిన మధు హత్య చేసిన నాని లు ఇద్దరూ రంగులు వేస్తూ కూలీ పని చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎస్సై లింగారెడ్డి సంఘటన స్థలానికి హుటా హుటిన చేరుకున్నారు. డీఎస్పీ శ్రీనివాస నాయుడు, యాదగిరిగుట్ట పట్టణ సీఐ భాస్కర్ లు సంఘటన స్థలం వద్ద విచారణ జరిపారు. ఇద్దరూ భోజనం చేస్తున్న సమయంలో హత్య చేయడంపై, హత్యకు ఉపయోగించిన పార ఎక్కడి నుంచి తీసుకువచ్చాడనే విషయంతో పాటు పలు అంశాలపై విచారణ చేశారు. క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలు సేకరించారు. గతంలో నాని పై రెండు చోరీ చేసిన సంఘటనలు ఉన్నాయి. యువత చెడిపోవడం పట్ల గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సంఘటన స్థలానికి రాజపేట సర్పంచి కోయ మధు ఉపసర్పంచి నమిల కేదారి గౌడ్ పలువురు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు.



## ఇందిరమ్మ ఇళ్లతో కొత్త జీవితానికి శ్రీకారం

భూదాన్ పోచంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి)

మున్సిపల్ పరిధిలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. 7వ వార్డులో బోడ ఉమావతి కొత్త ఇంటిని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ రాపోలు కావ్య వేణుతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ఆనందాన్ని పంచుకున్న చైర్మన్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఇన్‌చార్జి చిలివేరు గీత తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చిన మోడీ ప్రభుత్వం

సంస్థాన్ నారాయణపురం,

మే 01, (ప్రజాజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని బాలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో శుక్రవారం మేడే ఉత్సవాలను నిర్వహించారు. పలు గ్రామాలలో ఏఐటీయూసీ కార్మిక జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ 141 ఏళ్ల క్రితం 8 గంటల పని దినాల కోసం పోరాడి విజయం సాధించారన్నారు. అమెరికాలో సాధించిన ఈ విజయాలను ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఉత్సవాలుగా జరుపుకుంటున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చి పనిగంటలను పెంచిందన్నారు. ఈ చట్టాలను రద్దు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. అందుకోసం కార్మికులంతా ఐక్యంగా పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య కలకొండ సంజీవ, ఏఐటియుసి మండల అధ్యక్షుడు దుబ్బాక సంజీవ, నాయకులు సురభి నరసింహ, మంచాల జంగయ్య, పల్లె




గోపాల్ రెడ్డి, సీతారాంరెడ్డి, నల్లవెల్లి ముత్యాలు, బైకని రాజు, ఎర్రోళ్ల లింగస్వామి, షకీలా మెట్ల రమేష్, కొప్పు సుధాకర్, గుండు నరసింహ, రావుల ప్రశా ంత్, మన్నె భీమారెడ్డి, పందుల యాదగిరి, దుబ్బాక కిషన్ ,వీరమల్ల కార్తీక్, శంకర్, గడ్డం యాదగిరి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల గళం

భూదాన్ పోచంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలో మేడే ఉత్సవాల సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, మేడే స్ఫూర్తితో కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిఐటియు




మండల కన్వీనర్ మంచాల మధు, పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షత వహించారు. తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. వివిధ యూనియన్ల సభ్యులు, కార్మికులు భారీగా హాజరయ్యారు.

## మల్లారెడ్డిగూడెంలో... శీతల దేవి మడివాల మాచయ్య విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవం

సంస్థాన్ నారాయణపురం,

మే 01, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామ నూతనంగా నిర్మించిన శ్రీ సీతలాదేవి మడివాల మాచయ్య స్వామి దేవాలయం లో విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. గ్రామంలో పండగ వాతావరణం లో దేవతా విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు జరిగాయి. వచ్చిన భక్తులు అతిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెల్లమ్మ కృష్ణారెడ్డి, చలమల నరసింహారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, గ్రామ సర్పంచ్ అన్నం మల్లేష్, రజక సంఘం అధ్యక్షుడు బాతరాజు మల్లేష్, టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు జింకల కిరణ్, గంటా పరమేష్, కర్తల చంద్రశేఖర్, జింకల ఫకీర్ ,రావుల ఎల్లయ్య, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులను దేవాలయ కమిటీ సభ్యులు సన్మానించారు.



## పాలకవీడులో ఘనంగా మే డే ఉత్సవాలు



పాలకవీడు, మే 1(ప్రజా జ్యోతి ):

పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కార్మికులు ర్యాలీ నిర్వహించి, సిపిఎం జెండాను సిపిఎం మండల కార్యదర్శి, సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో నూతన కార్మిక చట్టాల రద్దుకై పోరాడాలని,కార్మికులు తమ రక్తాన్ని చిందించి ఎనిమిది గంటల పని విధానాన్ని చట్టంగా తీసుకొచ్చుకున్నారని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నూతన కార్మిక చట్టాలను పిలుపునిచ్చారు.

## రాజపేట మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలు

రాజాపేట, మే 1( ప్రజా జ్యోతి )మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజపేట మండలంలో వివిధ కార్మిక సంఘాలు ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నాయి. ప్రదర్శనలు నిర్వహించి జండా ఆవిష్కరణలు చేసి సమావేశాలు నిర్వహించుకున్నారు.

ఉద్యోగ భద్రత కోసం మే డే స్ఫూర్తితో పోరాటం చేద్దాంలి:

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బూర్గు స్వప్న...

ప్రభుత్వ ప్రైవేటు సెక్టర్ లో పనిచేసే కార్మికులు అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వాలపై మేడే స్ఫూర్తితో పోరాటాల్లో పాల్గొనాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బూరుగు స్వప్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సిఐటియు జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల స్థితిగతులు మాత్రం మారడం లేదని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశ వైఖరితో ఉందని కేంద్ర ప్రభుత్వ స్కీములో పనిచేసే అనేకమంది కార్మికులు ఉద్యోగ భద్రత లేక పనికి తగ్గ వేతనం లేక దినదిన గండం గా జీవితాలను గడుపుతున్నారని దీనికి తోడుగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికుల పొట్ట గొట్టాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం చూస్తుందని అన్నారు. పోరాటాలు చేయకుంటే ప్రభుత్వం మరింత నిరంకుశత్వానికి తెగబడుతుందని మేడే స్ఫూర్తితో ఉద్యోగ భద్రత కోసం కనీస వేతనాల కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, బీడీ కార్మిక సంఘం జిల్లా నాయకులు పబ్బోజు రాధమ్మ, ప్రజా సంఘాల కటికల రామచంద్రం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోట రవికుమార్ అంగన్వాడి నాయకులున్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో........ రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు భవన నిర్మాణ కార్మిక హమాలీ కార్మిక, కర్షక సంఘాలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి కళాకారులచే ఆటపాటలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మండల అసిస్టెంట్



సెక్రటరీ ఇంజ హేమలత మూల పోచయ్య గౌరవ అధ్యక్షులు గంధమల్ల కృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు కూతురు నరసింహులు గుంటి యాదగిరి తోట్ల మల్లేశం గుమ్ముల నాగేందర్ గుమ్ముల ప్రభాకర్ ఉచ్చేంతల రామకృష్ణ కూతురు వెంకట్ నరసయ్య గడ్డల బిక్షపతి హమాలీ సంఘం అధ్యక్షుడు కోట మల్లేశం ఉపాధ్యక్షుడు వర్కల ఐలయ్య బొడ్డు సురేష్ భవన కార్మిక సంఘం అధ్యక్షుడు ఉచ్చంతల రాజు సీనియర్ నాయకుడుదొంతుల పోచయ్య తదితరులు అన్ని వర్గాల పేద ప్రజలు పాల్గొని అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకున్నారు.

# మెరుగైన వైద్యం కొరకు అందజేసిన నెల్లికంటి సత్యం



**మునుగోడు, మే, 01, (ప్రజా జ్యోతి )**

మునుగోడు మండలం కేంద్రంలోని కచలాపురం గ్రామానికి చెందిన ఏర్పుల సురేష్ అనారోగ్యంతోహైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో నందు వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బందిపడుచున్న విషయం మీాజ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి మెరుగెన వైద్యం కొరకు ప్రభుత్వం నుండి 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు) ూాజ ని మంజూరు చేయించారు ఈ సందర్భంగా నల్లగొండలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బాధ్యత కుటుంబ సభ్యులకు ూాజ అందజేసిన నారు

# అంబేద్కర్ ఫోటో బహుకరించి...ఆపై జాతి సమస్యలు విన్నవించి..!

## డిప్యూటీ సీఎం భట్టి ని కలిసి మాల మహానాడు నాయకులు



**మిర్యాలగూడ, మే 01,( ప్రజాజ్యోతి ):**

ఎస్సీ వర్గీకరణలో గ్రూప్-3 వారికి ప్రాధాన్యతనివ్వాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి కోరారు. శుక్రవారం మిర్యాలగూడ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను మాల మహానాడు నాయకులు కలిశారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో,వర్గీకరణలోని గ్రూప్-3 పరిధిలోకి వచ్చే సామాజిక వర్గాలకు ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ పాయింట్ 22 ద్వారా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించి గ్రూప్ 3 సామాజిక వర్గాలకు అన్యాయం జరగకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు ముండ్లగిరి కాంతయ్య, బొప్పని నగేష్, దిలావర్పూర్ సర్పంచ్ బెజ్జం సైదులు (సాయి) తదితరులున్నారు.



# బాల భరోసాతో చిన్నారులకు ఉచిత వైద్య సేవలు

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 01(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన బాల భరోసా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భముగా ఎదుగుదలలో శారీరక, మానసిక లోపాలు కలిగిన 0 నుంచి 5 ఏళ్ల వయస్సు కలిగిన 33 మంది చిన్నారులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్సలు అందించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 5 ఏళ్ల లోపు చిన్నారుల ఆరోగ్యం, పోషకాహార లోపం నివారణ కోసం బాల భరోసా ఆరోగ్యానికి ఆరంభం పథకాన్ని 12 జనవరి 2026న ప్రారంభించిందన్నారు.చాలా మంది పిల్లలు చిన్నప్పుడే పోషకాహార



లోపంతోను, కిడ్నీ, గుండె, మెదడు సంబంధిత లోపాలతో జన్మిస్తున్నారని అన్నారు.పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం పడకుండా ఇలాంటి వారి సమస్యను చిన్నతనంలోనే గుర్తించి, వారికి ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఈ పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా చికిత్స నుండి శస్త్రచికిత్సల వరకు అందించనున్నట్లు తెలిపారు.చిన్న తనంలోనే గుర్తిస్తే చక్కటి వైద్యం అందించే అవకాశం ఉందన్నారు.ఆర్బీఎస్ కె టీమ్ లు హెల్త్



స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి అంగవైకల్యం గుర్తించబడిన వారిని వారంలో 3 రోజులు రిఫర్ చేయాలని పేర్కొన్నారు.అవసరమైన వారిని నీలోఫర్ ఆసుపత్రికి చికిత్స, శస్త్ర చికిత్సల కొరకు పంపనున్నట్లు తెలిపారు.ఇంకా అవసరమైన వారికి ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ, జిల్లా ఆర్బీఎస్ కె టీమ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కోటి రత్నం, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింహారావు,ఆర్బీఎస్ కె వైద్యాధికారులు, సిబ్బంది, సిడిపిఓలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాడి సాధించాలన్నదే మేడే స్ఫూర్తి

**- సి పి ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి**

**పట్టణంలో కార్మికుల మహా ప్రదర్శన**

**మిర్యాలగూడ,మే 01,( ప్రజాజ్యోతి ):**

ప్రపంచ కార్మిక వర్గం తమ రక్తం, చెమట, కన్నీళ్లతో నిర్మించుకున్న హక్కులను గుర్తు చేసే రోజు మేడే, హక్కులు ఇచ్చేవి కావు పోరాడి సాధించాల్సిందే అన్న స్ఫూర్తి మేడేది అని అన్నారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి . శుక్రవారం మే డే సందర్భంగామిర్యాలగూడ పట్టణంలో మహా ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో ముందు భాగాన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రంగారెడ్డి సిఐటియు నాయకులు వీరారెడ్డి, సలీం,మల్లేష్ లు పెండర్ పట్టుకొని ప్రదర్శనగా వెళ్లారు. ఎర్ర చీరలు కట్టుకున్న మహిళలు కోలాటాలు వేసుకుంటూ అత్యంత ఉత్సాహంగా ప్రదర్శన జరిపించారు. ప్రదర్శన స్థానిక సీఐటీయూ కార్యాలయం నుండి సాగర్ ప్రధాని మీద కూడా రౌండ్ వద్దకు చేరుతుంది. ప్రదర్శనలో కార్మికులు బాణా సంచాలు కాలుస్తూ అత్యంత ఉత్సాహంగా ప్రదర్శన నిర్వహించారు. వేలాది మందితో జరిగిన ఈ ప్రదర్శన చూపర్లను ఆకట్టుకున్నది. రౌండ్ వద్దకు చేరిన ప్రదర్శన అనంతరం సిఐటియు నాయకులు మల్లేష్ అధ్యక్షతన సభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ చారిత్రక పోరాటం ఫలితంగా సాధించిన ఎనిమిది గంటల పని విధానం కేవలం పని సమయ పరిమితి కాదు; అది మానవ గౌరవానికి, సమానత్వానికి ప్రతీక. నేడు, అదే హక్కు మళ్లీ సవాలు సవాల్ చేస్తూ పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారు తెలిపారు. ప్రభుత్వాలు ఆర్థిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, గ్లోబల్ పోటీ వంటి పదాలను వినిపిస్తూ కార్మిక





చట్టాలను మారుస్తున్నారని అన్నారు.పని గంటలు పెంచడం ద్వారా ఉత్పాదకత పెరుగుతుందని చెప్పడం ఒక పాక్షిక సత్యమని కానీ అదే సమయంలో కార్మికుడి శ్రమను మరింతగా దోపిడి చేయడానికి ఇది ఒక సాధనంగా మారుతోంద అన్నా రు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు వీరారెడ్డి మాట్లాడుతూ సమ్మెలపై నియంత్రణలు, కార్మిక సంఘాలపై పరిమితులు ఇవి కార్మిక వర్గాన్ని విభజించడానికి చేసే ప్రయత్నాలే. నని ఈ పరిస్థితుల్లో మరింత ఐక్యత అవసరం అన్నారు. కార్మికులు తమ మధ్య ఉన్న భేదాలను పక్కనపెట్టి ఒకే లక్ష్యంతో ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లు గౌతంరెడ్డి, రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, లింగమయ్య, రామచంద్రు,సిపిఎం నాయకులు భావండ్ల పాండు,రవినాయక్ వినోద్ నాయక్ రెడ్డి ల్యాబ్ నాయకులు వేణు ఏఎస్ రావు రైతు సంఘం నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు రాగిరెడ్డి మంగారెడ్డి, మహిళా సంఘం నాయకురాలు అరుణ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్





**భూదాన్ పోచంపల్లి, మే 01 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఎరుకల నాంచారమ్మ తల్లి జాతరను భక్తి శ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అరుదైన నాంచారమ్మ తల్లి ఆలయం ఉండటం విశేషమని, భక్తులు ఆచారాలను పాటిస్తూ దేవాలయాన్ని సంరక్షించడం ప్రశంసనీయమని అన్నారు. ఆలయంలో మౌలిక సదుపాయాలు, శాశ్వత మంచినీటి వసతి కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎరుకల సంఘం నాయకులు కుతాడి రాములు, ప్రభాకర్, సత్యనారాయణ, కుతాడి భాస్కర్, సర్పంచ్ పెరుమాండ్ల మహాలక్ష్మి దానయ్య పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం.. పోలీసులకు పిర్యాదు

మిర్యాలగూడ, మే 01,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ కు చెందిన ఉబ్బపల్లి వెంకటేష్ తన భార్య ఉబ్బపల్లి వాసవి అదృశ్యమైనట్లు రూరల్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు వెంకటేష్ కు మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామానికి చెందిన వాసవి తో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు ఉన్నాడు. పది రోజుల క్రితం పనికి వెళ్లే విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో వాసవి బాధలపురం పుట్టింటికి వెళ్ళిపోయింది. కాగా ఏప్రిల్ 29న తిరిగి భర్త వద్దకు వెళు తున్నానని పుట్టింటి నుండి బయలుదేరిన వాసవి తన ఇంటికి చేరుకోకపోవడంతో ఆందోళన చెందిన భర్త వెంకటేష్ బంధువుల ఇండ్లలో వెతికినా జాడ తెలియకపోవటంతో పోలీసులను ఆశ్రయించాడు. వెంకటేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



# గ్రామ వికాసమే లక్ష్యం.. సంక్షేమమే ధ్యేయం

## పేదల సొంతింటి కల సాకారం

### - ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్ గౌరీ శ్రీనివాసులు

### ప్రజలకు అందుబాటులోకి శుద్ధి జల కేంద్రం.. అభివృద్ధి పనులకు శ్రీకారం

**చౌటుప్పల్, మే 01 ( ప్రజా జ్యోతి): '**

'నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడంతో పాటు, గ్రామంలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నాం" అని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం గ్రామంలో ఆమె పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో, లబ్ధిదారుడు ఎస్కే బాబర్ నివాసానికి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నిరుపేదలకు గూడు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అర్హులైన ప్రతి పేదవానికి గృహ యోగం కలిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ, లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిత్రపటాన్ని బహుకరించారు.

**సురక్షిత జలంతోనే ఆరోగ్యం:**

నోషి ల్యాబ్ సహకారంతో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన శుద్ధి జల కేంద్రాన్ని (=ూ్రాశ్రీఖత్) సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభినందనీయం పెరుగన్నం పంపిణీ కార్యక్రమం...!

## - ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

**మిర్యాలగూడ, మే 01,( ప్రజాజ్యోతి ):**

మండుతున్న వేసవికి ఉపశమనం కల్పిస్తూ నిత్యం మూడు వేల మందికి పెరుగన్నం పంపిణీ చేయడం గొప్ప కార్యక్రమం అని,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) అభినందనీయుడని అన్నారు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో బి ఎల్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెరుగన్నం పంపిణీ 18వ రోజు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు పెరుగన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి పలు పనులపై మిర్యాలగూడ పట్టణానికి వచ్చే ప్రజల ఆకలి తీర్చేందుకు ఆరోగ్యకరమైన పెరుగన్నం పంపిణీ చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో తల్లడిల్లుతున్న ప్రజలకు ఉపశమనం కల్పిస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, పొదిల శ్రీనివాస్, చిలుకూరి బాలకృష్ణ, దేశిడి శేఖర్ రెడ్డి, అబ్దుల్లా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# వెంకటేశ్వర మెకానిక్ షెడ్డు లో భారీ అగ్ని ప్రమాదం



## కారు,ఆటోతో పాటు ఫర్నిచర్ దగ్ధం

మిర్యాలగూడ, మే 01,( ప్రజాజ్యోతి ):నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ సమీపంలో



శుక్రవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.స్థానిక వెంకటేశ్వర మోటార్ మెకానిక్ షెడ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అక్కడ నిలిపి ఉంచిన వాహనాలు దగ్ధమయ్యాయి.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది.ఈ ప్రమాదంలో షెడ్‌లో ఉన్న ఒక ఎల్‌పీజీ ఆటో,ఒక కారుతో పాటు లోపల ఉన్న ఫర్నిచర్ పూర్తిగా కాలిపోయింది.మంటలు ఎగసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.ఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు.ఎల్‌పీజీ ఆటోకు నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ ఎక్కిస్తున్న (రీఫిల్లింగ్) చేస్తున్న క్రమంలోనే ఈ ప్రమాదంసంభవించిందని స్థానికులు చర్చించు కుంటున్నారు.ఈ ప్రమాదంలో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.టూటౌన్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి. ప్రమాదానికి గల అసలు కారణాలపై విచారణ చేస్తున్నారు.



# బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల చిన్న పాప మృతి

**ఆలేరు మే 1 ప్రజాజ్యోతి**



అతివేగంతో అజాగ్రత్తగా నడిపిన ఎలక్ట్రికల్ బస్సు చిన్న పాపకు తగలడంతో మృతి చెందిన సంఘటన ఆలేరులో చోటుచేసుకుంది. ఆలేరు ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన గాద ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన కొన్ని నరేష్ భార్య శారద ఒకటిన్నర సంవత్సరాల పాప హన్విక తమ యొక్క బైకు ఏపీ 29 ఏ ఎఫ్ 45 88 నెంబర్ గల ద్విచక్ర వాహనం పై ఆలేరు నుండి పెద్దకందుకూరుకు వెళ్తుండగా సాయిబాబా గుడి సమీపంలో ఆలేరు బైపాస్ దాటుతుండగా ఒక ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు టీజీ జీరో త్రీ టి 1218 నెంబర్ గల దాన్ని ములుగు జిల్లా పసరకు చెందిన డ్రైవర్ పులి చేరు రాజేష్ అతివేగంతో అజాగ్రత్తగా నడిపి శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో నరేష్ నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని అతివేగంతో గుద్దగా నరేష్ తో పాటు భార్యకు స్వల్ప గాయాలు అయ్యాయి. చిన్న పాప అయినా హన్విక కు కాలికి తీవ్ర రక్త గాయం కావడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయింది. ఉప్పలయ్య దరఖాస్తు మేరకు కేసు నమోదు చేశారు

# మే డేస్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్లు రద్దు అయ్యేంతవరకు పోరాడుదాం

**మఠంపల్లి మే 01 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సిఐటియు,సిపిఎం ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులతో కలిసి మేడే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్ లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని అనేకమంది కార్మికులు రక్తం చిందించారని ఫలితంగా మరణించిన కార్మికులను స్మరిస్తూ 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశంలో అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని పరిస్థితుల కొరకు పోరాడే దినంగా మేడేను జరపాలని పిలుపునిచ్చారని ఆనాటి నుండి మేడేను కార్మిక వర్గం దీక్షా దినంగా పాటిస్తూ ఉన్నారని తెలిపారు.నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వీటి ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని తెలిపారు.మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోటేశ్వరి,మండల కమిటీ సభ్యులు కే వెంకట్ రెడ్డి, జాల తిరుపతయ్య,పొడిచెట్టి రాము కె కోటయ్య,ఇరిగేలా వెంకట్రెడ్డి కందుకూరి వెంకటేశ్వర్లు,ఆర్ వినోద్,సునీల్,రావిరాల లింగయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య సైదా నాయక,దేవదానం,గురువా డ్డి,రహీం,నాగ,లచ్చు నాయక్ మైసయ్యమల్లేష్,వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.



# సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

సంస్థాన్ నారాయణపురం, మే 01, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు పోరాటం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కోరారు. కేంద్ర ప్రభుత్వం పని గంటల విధానాన్ని పెంచి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. కార్మికులు ఎనిమిది గంటల పని కోసం పోరాడాలని కోరారు. ఈ మేడే ఉత్సవాలలో సిఐటియు సిపిఎం జిల్లా నాయకులు జి. శ్రీనివాసాచారి, సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దొంతగోని పెద్దలు, మండల కార్యదర్శి యాదవ రెడ్డి, నాయకులు చాడా నరసింహ, చింతకాయల నరసింహ, రాచకొండ కృష్ణ, కొమ్ము మల్లేశం, అమరేందర్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.




# కార్మికుల హక్కుల కోసం నిరతరం కృషి చేయాలి

**మఠంపల్లి మే 01 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్టియూసి నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోస నిరతరం కృషి చేసే సంఘం ఐఎన్టియూసి అని కొనియాడారు.కార్యక్రమంలో మఠంపల్లి సర్పంచ్ ఎఏసు మల్ల వీరలక్ష్మి పాపయ్య, మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి,మండల నాయకులు మహేష్ గౌడ్, శుభోదయం అధ్యక్షులు జయభారత్ రెడ్డి, వల్లపు దాసు శీను,మరియు ఆటో యూనియన్ అధ్యక్షులు మార్కెట్లో పనిచేస్తున్నటువంటి కార్మికులు వృక్ష కార్మికులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# హాలియాను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలి




**హాలియా,మే1(ప్రజా జ్యోతి)**

పట్టణ ప్రగతికి ప్రజలు వ్యాపారులు తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా చేసి మున్సిపల్ వాహనాలకు అందించి పట్టణ ప్రగతి పరిశు భ్రతకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాపారులు తడి చెత్త పొడి చెత్త ను వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయవద్దని సూచించారు.అలాగే నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి మే1నుంచి ప్లాస్టిక్ కవర్లను వినియోగించి జరిమానా కు బాధ్యులు కావోద్దని,పరిశు భ్రత పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు.వీధి వ్యాపారులు తోపుడు బండ్లను రోడ్లపైన పెట్టి ట్రాఫిక్ కి అంతరాయం కలిగించి ప్రమాదాలకు కారకులు కావోద్దని ఎస్ ఐ సాయి ప్రశాంత్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ లు దేపావత్ ప్రసాద్ నాయక్,బొంగరాల యేసు రాజు, కౌన్సిలర్ సలహాదారులు చిట్టి ప్రోలు కరుణాసాగర్,మజహర్ మొహినుద్దీన్,ఎడవల్లి రంజిత్, ఐఎన్ టి యూసి అధ్యక్షుడు షేక్ అన్వర్ ఉద్దీన్,వ్యాపారస్తులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి: మంత్రి పొన్నం

**సిద్దిపేట జిల్లా,**

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్‌తో మేడే నిర్వహించుకుం టున్నామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్తే వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గం కార్మిక సంఘాలతో చర్చించి పలు అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకున్నామని ప్రస్తావించారు. ఈ సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు.

# ప్రపంచ శాంతి కేంద్రంగా బుద్ధవనం



- త్వరలో బుద్ధ వనంలో మినీ శిల్పారామం ఏర్పాటు
- ఘనంగా 2570వ బుద్ధ జయంతి వేడుకలు
- బుద్ధవనంలో చిల్డ్రన్స్ పార్కు ప్రారంభం
- త్వరలో 36 అడుగుల భారీ విగ్రహ ప్రతిష్ఠ
- గాంధీ మార్గానికి స్ఫూర్తిప్రదాత గౌతమ బుద్ధుడు

**పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి**

**నాగార్జునసాగర్,మే 1 ప్రజా జ్యోతి**

ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో యుద్ధాలు, అశాంతిని దూరం చేసి శాంతిని నెలకొల్పడానికి గౌతమ బుద్ధుడి బోధనలే ఏకైక మార్గమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.నాగార్జునసాగర్ బుద్ధవనంలో శుక్రవారం 2570 వ బుద్ధ పౌర్ణమి వేడుకలు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య



ఆధ్వర్యంలో రంగురంగుల విద్యుత్ కాంతులతో అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిలతో పాల్గొన్నారు,ముందుగా జాతకవనంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించారు అనంతరం బుద్ధిని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు మహాస్తూ పంలో బుద్ధ జ్యోతులు వెలిగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాత్మా గాంధీ సైతం బుద్ధుని శాంతి,అహింస,ప్రేమ అనే సూత్రాలనే ఆచరించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని మంత్రి గుర్తుచేశారు. మనల్ని మనం జయించుకోవడమే నిజమైన విజయం అన్న బుద్ధుడి సందేశం నేటి యువతరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.బుద్ధవనం త్వరలోనే అంతర్జాతీయ బౌద్ధ శాంతి కేంద్రంగా విరజల్లుతుంది,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బుద్ధవనాన్ని నిత్యం పర్యాటకులతో కళకళలాడేలా తీర్చిదిద్దుతా మని,ఇక్కడ త్వరలోనే మినీ శిల్పారామాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు,

అలాగే వియత్నాం దేశం బహుమతిగా ఇస్తున్న 36 అడుగుల బుద్ధ విగ్రహాన్ని త్వరలోనే ఇక్కడ ప్రతిష్ఠిస్తామని వెల్లడించారు.సాంస్కృతిక శాఖ ద్వారా ప్రభాతభేరి వేదిక కార్యక్రమం చేపట్టి సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పిస్తామన్నారు.అనంతరం పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ,ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ నేల ప్రపంచానికే స్ఫూర్తిదాయకమన్నారు.స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ,తన నియోజకవర్గంలో ఇంతటి అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రం ఉండటం సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా మహాబోధి బుద్ధ విహార భిక్షువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం క్రాంతి నారాయణ బృందం ప్రదర్శించిన చండాలిక నృత్య ప్రదర్శన ఆహూతులను అలరించింది,ప్రముఖ సినీ ఫైటర్లు రామ్-లక్ష్మణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు, ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్,ఎండి గౌతమి,బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య,డైరెక్టర్ రంజిత్ నాయక్, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, అధికారులు సుధన్ రెడ్డి,ఈమణి శివనాగిరెడ్డి,వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు,శాస్త్రవేత్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





